
గుర్రంకొండ: చెర్లోపల్లె రెడ్డెమ్మతల్లి శ్రీ బాలత్రిపుర సుందరీదేవిగా..


గుర్రంకొండ: బాలత్రిపురసుందరీదేవి అలంకారంలో గ్రామదేవత పోలేరమ్మతల్లి


తంబళ్లపల్లె: ప్రత్యేక అలంకరణలో గౌరిదేవి


వాల్మీకిపురం: ఆదిపరాశక్తి అలంకరణలో నల్లవీరగంగాభవాని అమ్మవారు


వాల్మీకిపురం: హరిద్ర అలంకరణలో దర్శనమిస్తున్న వాసవీ అమ్మవారు

వైభవంగా శరన్నవరాత్రులు ప్రారంభం



మదనపల్లె సిటీ : చౌడేశ్వరిదేవిని దర్శించుకుంటున్న భక్తులు, కలికిరి: సోమేశ్వరస్వామి ఆలయంలో బాలత్రిపుర సుందరిదేవి అలంకారంలో పార్వతీదేవి

మదనపల్లె సిటీ: శరన్నవరాత్రి ఉత్సవాలు మదనపల్లె పట్టణంలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక నీరుగట్టువారిపల్లెలోని శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో ఉదయం అర్చకులు సతీష్ శర్మ అమ్మవారికి పంచామృతాభిషేకం, తీర్థప్రసాదాలు వినియోగం చేశారు. సాయంత్రం అమ్మవారిని పసుపు అలంకారంలో అలంకరించారు. భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొగటవీరక్షత్రియ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా భక్తులకు పసుపు, కంకుమ, గాజులు, పసుపుదారములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు రామచంద్ర, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. స్థానిక దేవళంవీధిలోని శ్రీ సోమేశ్వరస్వామి ఆలయంలో శ్రీ లలితత్రిపుర సుందరిదేవి అమ్మవారి దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు ఆలూరి ఫణికుమార్‌శర్మ ఉదయం స్వామికి రుద్రాభిషేకం నిర్వహించారు. అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులను ఆకట్టుకుంది. స్థానిక సిటీఎం రోడ్డులోని రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారిని బాలత్రిపురసుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. స్థానిక దేవళంవీధిలోని శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో మూలవర్లకు అర్చకులు గోవర్ధన్ అభి షేకం నిర్వహించారు. సాయంత్రం కాళింగమర్ధనంలో అమ్మవారిని అలంకరించారు. స్థానిక భువనేశ్వరినగర్‌లో వెలసిన అమ్మవారి ఆలయంలో అమ్మవారి ప్రత్యేక అలంకరణ చేశారు. స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో వేదమాత గాయిత్రిదేవికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు.

మీనాక్షి అలంకారంలో వాసవీ అమ్మవారు

జిల్లాలో అత్యంత పేరుప్రఖ్యాతులు గాంచిన శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని రంగురంగు విద్యుత్‌దీపాలతో అలంకరించారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఉదయం అమ్మవారికి అభిషేకం, కలశస్థాపన, దుర్గాసప్తశతి పారాయణం, మహామంగళహారతి నిర్వహించారు. స్థానిక ఎస్‌బిఐ కాలనీ, గొల్లపల్లిరింగ్‌రోడ్డు, రామారావుకాలనీ,సీటీఎం రోడ్డు, శివాజీనగర్‌కు చెందిన భక్తులు అమ్మవారికి సారెను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చారు. అమ్మవారిని మీనాక్షి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారి దర్శించుకున్నారు. శ్రీ వాసవీ మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి రోజు అమ్మవారిని పలు రకాల అలంకరణలతో భక్తులకు దర్శనం కల్పిస్తామని ఆర్యవైశ్య సంఘం సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్ తెలిపారు.

బాలత్రిపురసుందరి దేవి అలంకరణలో అంకాలమ్మ

పీలేరు : నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో వెలసిన శ్రీ రౌద్రాల అంకాలమ్మ అమ్మవారు ఆదివారం బాలత్రిపురసుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు చేశారు. కన్యకాపరమేశ్వరి అమ్మవారు వాసవీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

బాలత్రిపురసుందరీదేవిగా చౌడేశ్వరిదేవి

కేవీపల్లె : నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చీనేపలెల్లో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారు మొదటిరోజు బాలత్రిపురసుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉబయదారులుగా శివ, హరి, రెడ్డెన్న వ్యవహరించారు. పూజారి వేణుగోపాల్, భక్తులు పాల్గొన్నారు. గర్నిమిట్ట గ్రామ దేవత శ్రీ యల్లమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి విశేష అలంకరణ చేసి దర్శనం కల్పించారు.

శ్రీ బాలత్రిపుర సుందరీదేవి అలంకారంలో శ్రీ రెడ్డెమ్మతల్లి

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లెలో వెలసిన శ్రీ రెడ్డెమ్మతల్లి శ్రీ బాలత్రిపురసుందరీ దేవిఅలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన ఆదివారం శ్రీ రెడ్డెమ్మతల్లితోపాటు గుర్రంకొండ గ్రామదేవత అయినశ్రీపోలేరమ్మతల్లి, శ్రీ గంగమ్మతల్లి, శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవార్లు శ్రీ బాలత్రిపుర సుందరీ దేవి అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవార్లను రంగు రంగుల పుష్పాలతో, పట్టుచీరెలు, దివ్యాభరణాలతో శోభయమానంగా అలంకరించారు. తీపి బూంది, శనగలు నైవేద్యాలు అమ్మవార్లకు సమర్పించారు. ఆలయాల్లో అమ్మవార్లకు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకొని కలశస్థాపన, గణపతిపూజ, పుణ్యాహవాచనం కావించారు. సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. షోడోశ విద్యకు అధిష్టాన దేవత అయిన బాలత్రిపురసుందరీ దేవిని ఆరాధిస్తే నిత్యసంతోషం కలుగుతుందని అర్చకులు అమ్మవారి విశిష్టతను భక్తులకు తెలియజేశారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీరెడ్డెమ్మతల్లి ఆలయం వద్ద కోలాటాలు, చెక్కభజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అమ్మవారి కీర్తనలు, భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు

ఆదిపరాశక్తిగా శ్రీ నల్లవీరగంగాభవాని అమ్మవారు

వాల్మీకిపురం: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ నల్లవీరగంగాభవాని అమ్మవారి ఆలయంలో గంగాభవాని అమ్మవారు ఆదిపరాశక్తి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే స్థానిక శ్రీ లక్ష్మీకామేశ్వరస్వామి ఆలయంలో కామేశ్వరి అమ్మవారు బాలత్రిపురసుందరిగా, వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో ఛాముండేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే మండలంలోని చింతపర్తి వాసవీ అమ్మవారి ఆలయంలో హరిద్ర అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవార్లను ఉదయం సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చన, అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి జనార్థన్, అర్చకులు శీనా స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం: రామసముద్రం మండలంలో అమ్మవారి ఆలయాలు దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమైయ్యాయి. గుంతయంబాడి , గంపనపల్లె, కొండూరు, గుంతలపేటలోని శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారు, రామసముద్రంలోని దుర్గాలమ్మ, కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తిరుమలరెడ్డిపల్లెలోని వాలీశ్వరస్వామి ఆలయం, ఎగువదాసార్లపల్లెకొత్తయిండ్లు దగ్గర ఉన్నటువంటి శ్రీమారెమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. గుంతలపేటలో శ్రీచౌడేశ్వరిదేవి బాలత్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవార్లకు ఉదయం అభిషేకాలు, అర్చనలు నిర్వహించి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

రజతకవచాలంకారంలో ఎల్లమ్మ

కలికిరి: కలికిరి గ్రామ దేవత ఎల్లమ్మ రజతకవచాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి సుప్రబాత సేవ, పంచామృతాభిషేకం అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రపాదాల వినియోగం చేశారు. పట్టణంలో వెలసిన పార్వతీసమేత సోమేశ్వరాలయంలో దేవినవరాత్రులు ఉత్సవాలలో భాగంగా అమ్మవారు బాలత్రిపురసుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఆవరణలో సాయంత్రం సామూహిక లలిత సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


రామసముద్రం: గుంతయంబాడిలో ప్రత్యేక అలంకారంలో శ్రీచౌడేశ్వరిదేవి


కలికిరి: రజతకవచాలంకారంలో దర్శనమిస్తున్న ఎల్లమ్మ

తంబళ్లపల్లె: మండలంలోని పలు ఆలయాల్లో మొదటి రోజు ఆదివారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలత్రిపురసుందరిదేవి అలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మల్లయ్యకొండపై వెలసిన గౌరిదేవి ఆలయంలో అమ్మవారికి పూజారి శేఖర్ ప్రత్యేక అలంకరణ చేశారు. పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలతో మొక్కులు తీర్చుకున్నారు. షిర్డిసాయిబాబా ఆలయంలో వేదపండితులు స్కందమూర్తిశర్మ అమ్మవారికి బాలత్రిపురసందరిదేవి అలంకరణతో పూజలు,అభిషేకాలు నిర్వహించారు.


మదనపల్లె సిటీ: మీనాక్షి అలంకారంలో వాసవీ అమ్మవారు


మదనపల్లె సిటీ: లలితా త్రిపుర సుందరిదేవి అలంకారంలో లలితాత్రిపుర సుందరి అమ్మవారు


పీలేరు: బాలత్రిపురసుందరిదేవి అలంకరణలో అంకాలమ్మ


పీలేరు: వాసవీ అలంకరణలో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు


కేవీపల్లె : చీనేపల్లెలో బాలత్రిపురసుందరీదేవి అలంకరణలో చాడేశ్వరిదేవి


క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత


చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం : కలకడ మండలం దిగువపాలెంకు చెందిన వెంకటేశ్వరకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.3 లక్షలను ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఆదివారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. కష్ట కాలంలో ఉన్న ప్రజలను ఆదుకుంటున్న ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించారన్నారు. వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జలానీ, షావత్‌అలీఖాన్, సుల్తానీబాష, మస్తాన్, రవి పాల్గొన్నారు.

బీజేపీ ప్రధాన కార్యదర్శికి సన్మానం


ఆకుల కృష్ణమూర్తిని సన్మానిస్తున్న బలిజ జేఏసీ నాయకులు

మదనపల్లె : బీజేపీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఆకుల కృష్ణమూర్తిని ఆదివారం మదనపల్లె బలిజ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బలిజ జేఏసీ అధ్యక్షులు వైఎస్ మునిరత్నం మాట్లాడుతూ బలిజ సామాజిక వర్గానికి చెందిన ఆకుల కృష్ణమూర్తి బీజేపీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి ఎంపిక చేయడం తమందరికీ గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బలిజ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేగడి ప్రసాద్‌కుమార్, జనరల్ సెక్రటరీ మహర్షి, ట్రెజరర్ బొంతలజయరామ్, వైస్ ప్రెసిడెంట్ గుండాల రామచంద్ర, బోర్‌వెల్ నాగరాజ, కత్తి లక్ష్మన్న, జాయింట్ సెక్రటరీ నరేంద్ర, అండేశివ ప్రసాద్, గౌరవసలహాదారు బి.వి.రమణ, సుంకరరామచంద్ర, ఈసీ మెంబర్స్ కొండయ్య, మల్లికార్జున, రెడ్డిశ్రీనివాసులు పాల్గొన్నారు.

బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సందర్శన


రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహం వద్ద విద్యానికేతన్ విద్యార్థులు

మదనపల్లె : చారిత్రాత్మక నేపథ్యం కలిగిన బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తిరుపతి విద్యానికేతన్ విద్యార్థులు ఆదివారం సందర్శించారు. విద్యానికేతన్ సైన్స్ ఉపాధ్యాయురాలు, బీటీ కళాశాల పూర్వ విద్యార్థిని సి.శైలజ, ఫిజిక్స్ టీచర్ శ్రీనివాస్ నేతృత్వంలో విద్యార్థులు కళాశాలను పరిశీలించారు. స్వాతంత్య్ర పోరాటంలో కళాశాల పాత్ర, ఎందరికో స్ఫూర్తినిచ్చిన వైనం, ఇక్కడ చదువుకుని ఉన్నతస్థానాలకు ఎదిగిన మహనీయుల వివరాలన్నింటినీ తెలుసుకున్నారు. జాతీయగీతం జనగణమన బెంగాలీ నుంచి ఇంగ్లీషుకు అనువాదం జరిగిన ప్రాంతం, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ బసచేసిన కాటేజీ, హోంరూల్ ఉద్యమ వ్యవస్థాపకురాలు, ఐరిష్ వనిత, బీటీ కళాశాల ఫౌండర్ డాక్టర్ అనిబిసెంట్ చరిత్రను తెలుసుకున్నారు. రవీంద్రనాథ్, అనిబిసెంట్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల సందర్శనకు గుర్తుగా చారిత్రక నేపథ్యం కలిగిన ప్రదేశాల్లో గ్రూపు ఫొటోలు తీయించుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణపై సంబరాలు


మదనపల్లెలో వీసీకే, బాస్ నాయకుల సంబరాలు

మదనపల్లె : అమెరికాలో స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ పేరుతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడంపై వీసీకే పార్టీ, భారతీయ అంబేడ్కర్ సేన ఆధ్వర్యంలో పట్టణంలో సంబరాలు నిర్వహించారు. అమెరికాలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ జరుగుతున్న సమయంలో భారత కాలమానం ప్రకారం శనివారం రాత్రి 8.30 గంటల నుంచి అర్ధరాత్రి 12 వరకు బాణాసంచా పేలుస్తూ, ఉత్సాహభరితంగా కార్యక్రమం జరిపారు. స్థానిక బెంగళూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం.శివప్రసాద్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఖ్యాతి విశ్వవ్యాప్తం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. అగ్రరాజ్యం అమెరికాలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు భారతీయులందరికీ గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బాస్ నాయకులు పోతబోలురెడ్డెప్ప, బురుజులక్ష్మీనారాయణ, చిట్టిబాబు, డాక్టర్ గంగాద్రి, అంజనప్ప, గిరిబాబు, చిన్నప్ప, అడ్వకేట్ సోమశేఖర్, వి.మునివెంకటప్ప, సంపంగి, నీరుగట్టిరమణ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయం ప్రారంభం


ఆలయ ప్రారంభోత్సవంలో నాయకులు

కేవీపల్లె : మండలంలోని కేవీపల్లె పంచాయతీ బుర్రావాండ్లపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ వేణుగోపాల్‌స్వామి ఆలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం నూతన ఆలయంలో స్వామివారికి పూజలు, అలంకరణ చేపట్టారు. భక్తులకు స్వామి దర్శనభాగ్యం కల్పించి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా పది రోజుల పాటు ఆలయం మహాభారత యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు పగలు హరికథ, రాత్రి నాటకాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, ఎంపీపీ చైర్మన్ యల్లయ్య, నాయకులు రామకొండారెడ్డి, తిమ్మారెడ్డి, చలపతి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ధరణి డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

పీలేరు : జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో ధరణి డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ మేనేజర్ లక్ష్మీప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ధరణి డిపాజిట్ స్వీకరణ ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్‌కు 0.50 శాతం అదనంగా వడ్డీ ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. వాణిజ్య బ్యాంకుల కంటే అదనంగా వడ్డీ పొందవచ్చునని చెప్పారు.

అబ్దుల్ కలాం ఆదర్శప్రాయుడు


మదనపల్లె సిటీ : కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మదనపల్లె సిటీ : భారతరత్న అబ్దుల్‌కలాం ఆదర్శప్రాయుడని హెచ్‌ఎం సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం అబ్దుల్‌కలాం 92వ జయంతి వేడుకలు నిర్వహించారు. మైనార్టీ ఉద్యోగులు చిట్టిబాబు, అంజనప్ప, గంగాద్రి, చిన్నప్ప, ఉపాధ్యాయులు ఆర్వీ రమణ, ముబారక్‌బాషా, అన్వర్‌బాషా, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలోని కలాం విగ్రహానికి వెల్‌విషర్స్ నిర్వాహకులు గిరీష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ రమాదేవి, భాస్కర్‌నాయుడు, వెల్‌విషర్స్ సభ్యులు తయూబ్, జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె : జెడ్పీ హైస్కూల్‌లోని అబ్దుల్‌కలాం విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి, అసెంబ్లీ కన్వీనర్ పి.భగవాన్, నాయకులు డాక్టర్ అజ్మతుల్లాఖాన్, బాలసుబ్రహ్మణ్యం యాదవ్, కె.దినేష్‌బాబు, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం : స్థానిక తరిగొండ రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ రమామంజుల, అధ్యాపకులు బావాజాన్, నర్సు రెడ్డెమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రార్థన జీవితంలో భాగం కావాలి

కురబలకోట : ప్రతి క్రైస్తవునికి ప్రార్థన జీవితంలో భాగం కావాలని గుర్రంకొండ పాస్టర్ కె.సునీల్ పేర్కొన్నారు. మండలంలోని అరవిందనగర్ (రైల్వేస్టేషన్)లో ఆదివారం జరిగిన ఆరాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వాక్యోపదేశం చేశారు. వ్యక్తిగత, భౌతిక, ఆత్మీయ, సంఘ అభివృద్ధి, ఆత్మల రక్షణ, స్వస్థత, ఉజ్జీవానికి ప్రార్థనే ఆధారమన్నారు. కార్యక్రమంలో కురబలకోట సర్పంచ్ సుక్కా సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్, బాబి, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేద్దాం


ఎంపీ, ఎమ్మెల్యే పర్యటనపై చర్చిస్తున్న ఎంపీపీ, ప్రజాప్రతినిధులు

పెద్దతిప్పసముద్రం : మండలంలో మంగళవారం జరిగే ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిల పర్యటనను విజయవంతం చేద్దామని ఎంపీపీ మహమూద్ కోరారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో ఈ పర్యటన ఏర్పాట్లు, విజయవంతంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విస్తృత పర్యటనలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు ఉంటాయని చెప్పారు. రంగసముద్రంలో ఆర్‌బీకే, పీటీఎంలో సచివాలయ, ఆర్‌బీకే భవనాలు, కందుకూరులో ఆర్‌బీకే, సచివాలయ భవనాలు, నవాబుకోటలో వెల్‌నెస్ సెంటర్, టీ.సదుంలో ఆర్‌బీకే భవనం, చెన్నరాయునిపల్లెలో కమ్యూనిటి భవనం, బూర్లపల్లెలో ఆర్‌బీకే, సచివాలయ భవనాలు, మల్లెలలో ఆర్‌బీకే, సచివాలయ భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాలకు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ శివన్న, జేసీఎస్ మండల కన్వీనర్ డ్రిప్ రమణ, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు అనిత పాల్గొన్నారు.

నేడు ఎంపీ మిథున్‌రెడ్డి సమీక్ష

పీలేరు : పీలేరులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారని ఎంపీపీ సతీష్‌రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం ఉంటుందని చెప్పారు.

మాలమహానాడు మండల అధ్యక్షుడిగా భానుప్రకాష్



కలికిరి: మాల మహానాడు కలికిరి మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన భానుప్రకాష్‌ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా నేతలు నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం మదనపల్లిలో జరిగిన జిల్లా స్థాయి మాలమహానాడు సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శివ చేతుల మీదుగా భానుప్రకాష్‌కు నియామక పత్రం అందజేశారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE OF MADANAPALLE
I.A. NO. 198 OF 2021
O.S.No. 61 OF 2007
Petitioner : Konda Narendra
Respondents : Sunku Chinna Reddeppa and others

NOTCE TO THE 25th RESPONDENT
25) S. Prudhviraj S/o. Late Sunku Nagaraja. aged about 24 years, resdiing at D.No. 6-139-1. Vysya Bazar, B. Kothakota. Annamayya District.

పై దావా నందు మీరు హాజరగుటకు గానూ తేది :31.10.2023న వాయిదా వున్నది. మీరు పై తేదీన ఉదయం 10.30 గంటలకు కోర్టువారి ఎదుట నేరులోగానీ లేదా మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొన వలయును, లేనంతట మీ పరోక్షములో ఉత్తర్వులు పాలించెదరు.

శ్రీ యస్.యస్.యస్. ప్రసాద్
అడ్వొకేట్, మదనపల్లి

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE OF MADANAPALLE
O.S.No. 61 OF 2007
Petitioner : Konda Narendra
Respondents : Sunku Chinna Reddeppa and others

NOTCE TO THE 25th RESPONDENT
25) S. Prudhviraj S/o. Late Sunku Nagaraja. aged about 24 years, resdiing at D.No. 6-139-1. Vysya Bazar, B. Kothakota. Annamayya District.

పై దావా నందు మీరు హాజరగుటకు గానూ తేది :31.10.2023న వాయిదా వున్నది. మీరు పై తేదీన ఉదయం 10.30 గంటలకు కోర్టువారి ఎదుట నేరులోగానీ లేదా మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొన వలయును, లేనంతట మీ పరోక్షములో ఉత్తర్వులు పాలించెదరు.

శ్రీ యస్.యస్.యస్. ప్రసాద్
అడ్వొకేట్, మదనపల్లి

ముఖ్య బహిరంగ ప్రకటన

మా కక్షికర్తలగు యస్.రాజెమ్మ, సి.లక్ష్మీదేవి అమ్మచెరువుమిట్ట, మదనపల్లె గార్ల తరుపున ఇచ్చు ముఖ్యబహిరంగ ప్రకటన ఏమనగా !

పై తెలిపిన మా కక్షికర్తలు బత్తల శంకరప్ప మరియు ఇతరులపై మా కక్షికర్తలకు రావలసిన ఒక్కొక్కరికి 1/6 భాగము కొరకు ఈ దిగువ తెలిపిన షెడ్యూల్లు ఆస్తులు గూర్చి భాగపరిష్కారం కొరుచూ పై ప్రతివాదులపై ఓ.యస్.నెం. 149/2021 రాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తంబళ్ళపల్లి అను భాగపరిష్కారపు దావాను దిగువ తెలిపిన షెడ్యూల్లు దాఖల ఆస్తులపై సదరు కేసు పెండింగ్‌లో కలదు. ఈ విషయములను కనుమరుగు పరిచి, మోసపూరితముగా ఇతరులకు క్రయవిక్రయ లావాదేవిలు చేయవలెనని ప్రయత్నం చేయుచున్నారు. అట్లు ఎవరేగాని క్రయ విక్రయ లావాదేవీలు చేసినను చెల్లనేరవని మరియు మా కక్షికర్తలు తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు భాధ్యులగుదురని యావన్మందికి తెలియచేయుడమైనది.

షెడ్యూల్లు

చిత్తూరు జిల్లా -బి.కొత్తకోట సబ్ డిస్ట్రిక్ట్-పెద్దతిప్ప సముద్రం మండలం- కంసలవాండ్లపల్లి రెవిన్యూ విలేజ్

వ.నెం.	సర్వేనెం.	మెట్ట/మగాణి	విస్తీర్ణం
1	26	మెట్ట	0.50సెంట్లు
2	28/1ఎ	మెట్ట	1.00సెంట్లు
3	29	మెట్ట	0.75½సెంట్లు
4	29/1ఎ	మెట్ట	0.57సెంట్లు
5	30/3	మెట్ట	1.78సెంట్లు
6	32	మెట్ట	0.84సెంట్లు
7	69/2ఎ	మగాణి	0.02సెంట్లు
8	93/2ఎ	మగాణి	0.07½సెంట్లు
9	98/4ఎ	మగాణి	0.01సెంట్లు
10	28/1బి	మగాణి	0.95సెంట్లు
11	29/1బి	మగాణి	0.27½సెంట్లు
12	29/1బి	మగాణి	0.57సెంట్లు
13	92/2బి	మెట్ట	0.07½సెంట్లు
		మొత్తం	7.42సెంట్లు

కె.జితేంద్ర, తన్వీర్ పాషా, కె.శేషశ్రీ, యం.హెచ్. దాదాపీర్, బి.గిరింద్ర ప్రసాద్, కె.యస్.ఖలందర్‌బాషా,
అడ్వకేట్స్, మదనపల్లి. సెల్: 9381818632